www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

సంపుటి : 14 | సంచిక :14 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 7 మంగళవారం, ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹3

Volume : 14 | Issue : 14 | Rangareddy | Editor : Yela.Purushotham | 7 Tuesday, APRIL 2026 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad



## క్రూడాయిల్ ధరలను భారీగా పెంచిన సౌదీ అరేబియా

**హైదరాబాద్, నగరనిజం:**హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఆంక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో సౌదీ అరేబియా క్రూడాయిల్ ధరలను పెంచేసింది. ఆసియా కొనుగోలుదారులకు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్ వార్తా కథనం పేర్కొంది. సౌదీ ఆరామ్‌కో అరబ్ లైట్ క్రూడ్‌ను ప్రీమియం ధరకు విక్రయిస్తున్నట్లు పేర్కొంది. మే నెలకు గానూ బెంచ్‌మార్క్ ధర కంటే 19.50 డాలర్ల అధిక ధరకు ఆసియా రిఫైనరీలకు విక్రయిస్తున్నట్లు తెలిపింది. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో చమురు ధరలు భగ్గుమన్నాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు 50 శాతం కంటే ఎక్కువ పెరిగాయి. మరికొంతకాలం పాటు ఉద్రిక్తతలు కొనసాగే అవకాశం ఉండడంతో సౌదీ ఆరామ్‌కో ధరలను పెంచేసింది.మరోవైపు మే నెలలో చమురు ఉత్పత్తి కోటాను రోజుకు 2,06,000 బ్యారెళ్ల మేర పెంచడానికి చమురు ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్ం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం కారణంగా ఏర్పడుతున్న పరిణామాల్లో, ఒపెక్ కీలక సభ్యదేశాలు చమురు ఉత్పత్తిని పెంచే పరిస్థితిలో లేవు. ఒపెక్ం సభ్యదేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఇరాక్ నుంచి చమురు ఎగుమతులు నిలిచిపోయాయి.


## కోహెడ పండ్ల మార్కెట్ ను తరలిస్తే ఉద్యమమే

- **రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం**
- **రైతులకు ప్రభుత్వమే అన్ని విధాలా న్యాయం చేయాలి**
- **మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**


**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6 ( నగరనిజం ) :** కోహెడ పండ్ల మార్కెట్ ను తరలిస్తే చూస్తూ ఊరుకూనే ముచ్చటే లేదని మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కోహెడ పండ్ల మార్కెట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అర్థాంతరంగా తరలించే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో, రైతుల ఆందోళనలు మరియు స్థానిక పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు స్థలాన్ని సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు... రైతుల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తూ, అన్ని వసతులతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ మార్కెట్‌ను నిర్మించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూమి కేటాయించి, 350 కోట్ల నిధులు సమకూర్చిందని, కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వ పేరు వినిపించకుండా చేయాలనే దురుద్దేశంతో తరలించడం అన్యాయమని ఆయన అన్నారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతులకు న్యాయం జరిగేంత వరకూ రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాడుతుందని భరోసా కల్పించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిల్లను శాలువాలతో సన్మానించి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి, ఈదమ్మల బలరాం, కంధాడ లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పథకం పేదలకు వరం

- **ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
- **శంషాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు 7 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
- **పార్టీ సీనియర్ నేత కోడిగంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసిన బాధితులు**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 (నగరనిజం ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరం లాంటిదని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. వైద్యం కోసం ఆర్థిక స్తోమత లేని అర్హులైన నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రంగా రెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కవ్వ గూడ, పాలమాకుల, పెద్ద షాపూర్, అలీ కోల్ తండా, జూకల్, పెద్ద తూప్ర తాండ, నర్ఖూడ, సుల్తాన్ పల్లి గ్రామాలకు చెందిన పలువురు బాధిత లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన సుమారు 7 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ మేరకు సోమవారం నాడు బాధితులు పార్టీ సీనియర్ నేత కోడిగంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసం వద్ద కలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..... పేద ప్రజలకు సీఎం సహాయనిధి పథకం ఒక వరం లాంటిది అన్నారు. ఆర్థిక స్తోమత లేని ఎందరో నిరుపేదలు ఆసుపత్రుల్లో వైద్య ఖర్చులకోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు. ఈ నేపథ్యంలో నిరుపేదలకు చేదోడు వాదోడుగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అమలు చేస్తోందని చెప్పారు. ఈ నేపథ్యంలో అర్హులైన నిరుపేదలు సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపు నిచ్చారు. దశలవారీగా నియోజకవర్గంలోని లబ్ధిదారులందరికీ సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం లభిస్తుందని ప్రకాష్ గౌడ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, నీరటి రాజు ముదిరాజ్, చిలకమర్రి మహేందర్ ముదిరాజ్, ఆనెగౌనీ శ్రీకాంత్ గౌడ్ (నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్), సర్పంచులు ఎలుగని ప్రభాకర్ గౌడ్, బాలు ముదిరాజ్, రాజ్ కుమార్, దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచులు దండు ఇస్తారి, రమేష్ యాదవ్, సత్యానందం, మల్లారెడ్డి, గణేష్ నాయక్, రవి నాయక్, రాము గౌడ్, మల్లికార్జున్, పార్టీ నేత నీళ్ల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ కౌన్సిలర్ దేవరంపల్లి బుచ్చిరెడ్డి జన్మదిన వేడుకలు



- **బీఆర్ఎస్ రాష్ట్ర నేత మంచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డి జన్మదిన వేడుకలు**
- **బుచ్చిరెడ్డి చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పలువురు గులాబీ నేతలు**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 (నగరనిజం ప్రతినిధి):** బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత, శంషాబాద్ మాజీ కౌన్సిలర్ దేవరంపల్లి బుచ్చిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం నాడు గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత మంచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన జన్మదిన వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ మేరకు బుచ్చిరెడ్డి చేత కేక్ కట్ చేయించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.... ఆయనకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు ఆ పార్టీ సీనియర్ నేతలు మంచర్ల శ్రీనివాస్, కొన మొల్ల శ్రీనివాస్, చిన్న గండు రాజేం దర్, చలివేంద్రి వెంకట్ రెడ్డి, మదుపతి నరేం దర్, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, పెట్రోల్ సాయి గౌడ్, గుంటి చరణ్, జి.వి. పవిత్ర సాగర్, రమేష్, కిట్టు తదితర నేతలు సైతం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత దేవరంపల్లి బుచ్చిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.... దేవరం పల్లి బుచ్చిరెడ్డి పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే సైనికుడని ప్రశంసించారు. బీఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం ఆయన అంకితభావంతో పనిచేస్తున్నారని గుర్తు చేశారు. బుచ్చిరెడ్డి లాంటి నిబద్ధత ఉన్న నాయకులు పార్టీకి ఎంతో అవసరమని కార్తీక్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దేవుడి ఆశీస్సులతో భవిష్యత్తులో బుచ్చిరెడ్డి మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని, ప్రజా సేవలో ఆయన ముందుకు కొనసాగాలని కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు. మరోవైపు దేవరంపల్లి బుచ్చిరెడ్డికి ఆ పార్టీ రాష్ట్ర నేత మంచర్ల శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో బుచ్చిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు గులాబీ నేత మంచర్ల శ్రీనివాస్.






# హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహణ

- **స్వామిజీ ఆధ్యాత్మిక సందేశం**



**హైదరాబాద్ , ఏప్రిల్ 5 (నగర నిజం ప్రతినిధి):** హిందూ సేవా త్రిగం ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం ఆదివారం బొరబండ ఎక్స్ రోడ్‌లోని హనుమాన్ దేవాలయంలో భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి శ్రీ సాయి దత్త పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ రామానంద భారతీ స్వామి ముఖ్య అతిథిగా హాజరై ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. కార్యక్రమం ప్రారంభంలో వేద మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం స్వామిజీ చేతుల మీదుగా సమ్మేళనం ఆవిష్కరించబడింది. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి పరంపరలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. సమాజంలో పెరుగుతున్న విభేదాలను తొలగించి, సనాతన ధర్మ విలువలను యువతలో నాటేందుకు ఇలాంటి సమ్మేళనాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే ఆయన హిందూ సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, సేవాభావం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ధర్మాన్ని కేవలం ఆచారాలలో మాత్రమే కాకుండా, నిత్యజీవితంలోనూ పాటించాలని, ప్రతి కుటుంబం ధార్మిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమాజంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్నవారు స్వామిజీ ఆశీస్సులు పొందడంతో పాటు ఆధ్యాత్మిక ఉపన్యాసాన్ని శ్రద్ధగా ఆలకించారు. కార్యక్రమం సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్ అన్న, రవి అన్న, కె. మహేశ్వర్, చిన్న అన్న, గిర్మా నరేష్, అభిషేక్ బాబు అన్న, సుబ్బు, కార్తీక్, చరణ్ తదితరులు పాల్గొని నిర్వహణలో భాగస్వామ్యమయ్యారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన ఈ హిందూ సమ్మేళనం ఆధ్యాత్మిక వాతావరణంలో సజావుగా కొనసాగి విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# హిందూ సమ్మేళన జాతరను జయప్రదం చేయండి





- **కట్కూరి కోటేశ్వర్ గౌడ్**
- **ఏప్రిల్ 19న పాలమాకుల్ రోడ్లు భవనాల శాఖ భవనం వద్ద హిందూ సమ్మేళన జాతర కొనసాగుతుందని ప్రకటన**
- **రాజకీయాలకు అతీతంగా హిందువులంతా తరలిరావాలని కోటేశ్వర్ గౌడ్ పిలుపు**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల్ వేదికగా నిర్వహించ తలపెట్టిన హిందూ సమ్మేళన జాతరకు భారీగా తరలిరావాలని స్థానిక సర్పంచ్, హిందూ సమ్మేళన జాతర ఉపాధ్యక్షుడు కట్కూరి కోటేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. పాలమాకుల్ లోని రోడ్లు భవనాల శాఖ భవనం వద్ద నిర్వహించనున్న ఈ జాతరకు కనీసం 5000 మందికి పైగా హిందువులను తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలనే లక్ష్యంతో రాజకీయాలకు అతీతంగా హిందూ సమ్మేళన జాతరను నిర్వహించాలని తలపెట్టినట్లు కట్కూరి కోటేశ్వర్ గౌడ్ వెల్లడించారు. పాలమాకుల్ తో పాటు పిల్లోని గూడ, పెద్దతూప్ర, పెద్దతూప్ర తాండ, ముచ్చింతల్, మదనపల్లి, మదనపల్లి తాండా మొదలగు ఏడు గ్రామ పంచాయతీల నుండి హిందూ సమ్మేళన జాతరకు జనాలను తరలించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సభను జయప్రదం చేసే బాధ్యతను కమిటీ అధ్యక్షుడు పిడికి రాళ్ల అశోక్ గౌడ్‌తో పాటు ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, మాజీ సర్పంచులు, స్థానిక నేతలకు అప్పగిం చడం జరిగిందని కోటేశ్వర్ వివరించారు. రాజకీయాలకు అతీతంగా హిందువుల ఐక్యతను చాటడానికి ఈ జాతరను నిర్వహిస్తున్న జాతరను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే హిందువుల్లో ఐక్యత నెలకొంటుందని కోటేశ్వర్ గౌడ్ అభిప్రాయపడ్డారు. సభను జయప్రదం చేయడానికి ఇప్పటికే అధ్యక్షుడు పిడికిరాళ్ల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని,హిందూ సమ్మేళన జాతరను జయప్రదం చేయడానికి ఇందుకోసం కార్యాచరణను రూపొందించడం జరిగిందని ఆయన ప్రకటించారు. హిందూ సమ్మేళన జాతర నేపథ్యంలో ఆయా ఏడు గ్రామ పంచాయతీల సర్పంచులు కమిటీకి ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారని కట్కూరి కోటేశ్వర్ గౌడ్ తెలిపారు.

# ఆరుట్లలో సకల వసతులతో తొలి తెలంగాణ పబ్లిక్ స్కూల్

- **త్వరలో సీఎం రానుండడంతో వేగంగా సాగుతున్న పనులు**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6 ( నగరనిజం ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్న సందర్భంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆరుట్ల గ్రామంలో తొలి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభిస్తున్నారు. త్వరలో ఈ స్కూల్ సందర్శనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానుండడంతో అందుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. అట్టి పనులను రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి స్వయంగా అక్కడే ఉంటూ పనులను పర్యవేక్షిస్తున్నారు. ప్రయివేటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని రకాల వసతులతో ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి గత రెండు రోజులుగా అక్కడే ఉంటూ చిన్న పిల్లలు ఆడుకునే పార్కు మరియు ఫుట్ బాల్ బాక్స్ క్రికెట్ బాస్కెట్ బాల్ తదితర క్రీడా ప్రాంగాణాల ఏర్పాట్లు గ్రీనరీ పనులను పర్యవేక్షిం చారు. ఆయన వెంట పేరెంట్స్ కమిటీ సభ్యులు చిందం శ్రీశైలం, నూకం మల్లేష్, మాడపాకుల యాదగిరి, ఆరుట్ల వార్డు సభ్యులు కొండిగారి శ్రవణ్, తదితరులు ఉన్నారు.

# గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం





- **సంఘం నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరు వ్యవహరించాలి**
- **గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు బత్తుల పాండురంగయ్య**

**మహేశ్వరం ఎప్రిల్ 06 ,(నగరనిజం) :** గ్రామీణ వైద్యులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు కొనసాగించాలని మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు బత్తుల పాండురంగయ్య పేర్కొ న్నారు. మహేశ్వరం పట్టణ గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు బత్తుల పాండురంగయ్య ఆధ్వర్యంలో సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మహేశ్వరం పట్టణంలోని వ్యాపార సముదాయాలకు చెందిన సభ్యత్వం తీసుకున్న వ్యక్తులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి పలువురు వైద్యులు, సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బత్తుల పాండురంగయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచడం కోసం వైద్యులు కృషి చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాల పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. గ్రామీణ వైద్యులకు సమస్యలు ఏమైనా ఉంటే సంఘం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. సంఘం నిబంధనలను గౌరవించి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. నిబంధనలు ఉల్లం ఘిస్తే సంఘానికి వారికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కే రాజేష్, మోదిని శివప్రసాద్, ఉప్పరి రవి, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో డ్రైవింగ్... డీసీఎం డ్రైవర్‌కు 10,000 జరిమానా: ఎస్ఐ గంగరాజు



**మెదక్ బ్యూరో: నగర నిజం : తూప్రాన్ :** నిన్న నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా, డీసీఎం డ్రైవర్‌గా పనిచేస్తున్న ఏకనాథ్ సెజు అనే వ్యక్తిని పోలీసులు మద్యం సేవించి వాహనం నడుపుతున్నందుకు పట్టుకున్నారు. అనంతరం అతనిని గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, గౌరవ మెజిస్ట్రేట్ అతనికి రూ.10,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఇటువంటి చర్యలు తమ ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్రమైన ప్రమాదం కలిగిస్తాయని తెలిపారు.


## సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నంలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలలో ప్రముఖ వైద్య సంస్థ మెడిక్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ అధికారి సి.సుధాకర్, కోఆర్డినేటర్ సమన్వయంతో నిర్వహించారు. శిబిరంలో విద్యార్థులకు, అధ్యాపకులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆరోగ్య సలహాలు అందించారు. అలాగే రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ... ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొధిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమ ంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శేఖర్ బాబు, డైరెక్టర్ భగత్, హిప్సిటల్ సిబ్బంది, 200 మంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని బదనాం చేస్తే సహించేది లేదు

## కాంగ్రెస్ నాయకులు



**బాలాపూర్ డివిజన్ ఏప్రిల్ 6 (నగరినిజం):** అవినీతిలో పాత్ర ఉన్న వాళ్లే ఎంక్వయిరీ కోరడం విడ్డూరంగా ఉందని మీడియా సమావేశంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎలిమిటి అమరేందర్ రెడ్డి తెలిపారు. అవినీతిలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరి పై ప్రభుత్వం దర్యాప్తు చేపడుతుందని అన్నారు. బడంగ్పేట్ నగర పంచాయతీ నుండి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వరకు బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నది ఇంత అవినీతి జరుగుతుంటే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మౌనంగా ఎందుకు ఉన్నదని ఆయన ప్రశ్నించాడు. బడంగ్ పేట్ సర్కిల్ లో 150 కోట్ల అవినీతిలో మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఒక్కటై ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆయన మండిపడ్డారు. ఈ అవినీతిలో బీఆర్ఎస్, బీజెపి పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్లు లకు భాగం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిని ఉపేక్షించేది లేద ని అవినీతి పాల్పడిన ఎవరిని వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. మాది ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతిని సహించేది లేదని అది ఎంతటి వారినైనా శిక్షిస్తామని పేద ప్రజలకు న్యాయం చేయాలని జనరంజకంగా పాలన సాగించాలని మాకు ఇచ్చిన ఆదేశాల మేరకు మా మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి కేఎల్ఆర్ కూడా పేద ప్రజల పక్షాన ఉంటూ అధికారులకు సరైన మారితే మార్గదర్శకాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, నవ్వారు మల్లారెడ్డి, జంగయ్య, మర్రి హనుమంత్ రెడ్డి, బిందు నాయుడు, వెంకటేష్ గౌడ్, సుభాని యాదవ్, శ్రీధర్, మాజీ కార్పొరేటర్ బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకర ఎలక్ట్రికల్ వైర్ తొలగింపు

- సొంత ఖర్చుతో కొత్త వైర్ ఏర్పాటు
- ప్రజల భద్రతకు స్థానిక నాయకుల చొరవ



**మేడ్చల్ ఏప్రిల్ 6 (నగరం నిజం)**ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని నూతన్ కల్ గ్రామం లో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకరంగా ఉన్న ఎలక్ట్రికల్ వైర్ సమస్యను స్థానిక నాయకుల చొరవతో పరిష్కరించారు. కనగాల స్వామి, కనగళ్ల రాజు, కనగల భాస్కర్ ఇళ్ల పైభాగంలో వెళ్తున్న పాత ఎలక్ట్రికల్ వైర్‌ను తొలగిస్తూ, పక్కనే సొంత ఖర్చులతో కొత్త వైర్‌ను ఏర్పాటు చేశారు.ఇళ్ల పైగా వెళు న్న పాత వైర్లు ప్రమాదాలకు కారణమయ్యే అవకాశమున్న తొలగించడం పట్ల, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతకు చర్యలు ఎంతో అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ పనులు 16వ వార్డు కౌన్సిలర్ సద్ది సురేష్ కుమార్ రెడ్డి, 21వ వార్డు కౌన్సిలర్ చిన్నోళ్ల భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ యూనిస్ పాషా, తలారి భూషణం పాల్గొన్నారు.

## ఎర్రోళ్ల విజయశ్రీనివాస్‌కు 'దళితరత్న' పురస్కారం

- మేడ్చల్‌లో ఘన సన్మానం
- బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గౌరవం...

**నిబద్ధతకు నిదర్శనం అని ప్రశంసలు**



**మేడ్చల్ ఏప్రిల్ 6 (నగర నిజం)**భారత మాజీ ఉపప్రధాని 119వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, మేడ్చల్ మార్కెట్ డైరెక్టర్ ఎర్రోళ్ల విజయశ్రీనివాస్‌కు ప్రతిష్ఠాత్మకమైన 'దళితరత్న' పురస్కారం లభించింది. సమాజ సేవలో ఆయన అందిస్తున్న విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు తుడుం రమేష్ బాబు ఆధ్వర్యంలో, విజయశ్రీనివాస్ నివాసంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శాలువ కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా తుడుం రమేష్ బాబు మాట్లాడుతూ, విజయశ్రీనివాస్ వంటి నిబద్ధత గల వ్యక్తులకు ఇటువంటి పురస్కారాలు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవార్డులు, పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు.అవార్డు గ్రహీత ఎర్రోళ్ల విజయశ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సేవలో అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొంట యాదయ్య, తొంట సుధాకర్, తొంట నరేందర్, దమ్మన్నగారి ప్రభాకర్, కె. శేషిధర్ రెడ్డి పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయం నుండి కిమ్స్ ఆస్పత్రికి ఊపిరితిత్తుల తరలింపు

- ఎయిర్ పోర్ట్ నుండి సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి వరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసిన పోలీసులు
- శంషాబాద్ విమానాశ్రయం వద్ద సీఐ కనకయ్య, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రీన్ ఛానల్ ఏర్పాటు
- బెంగళూరు నుండి విమానంలో హైదరాబాద్‌కు ఊపిరితిత్తులు తీసుకొచ్చిన ప్రత్యేక వైద్యుల బృందం





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 (నగరనిజం ప్రతినిధి):** హైదరాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగికి అత్యవసరంగా ఊపిరితిత్తులు అమర్చాల్సి ఉంది.... మరోవైపు బెంగళూరు లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో విగత జీవిగా పని ఉన్న రోగి ఊపిరితిత్తులను హైదరాబాద్ కు తీసుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.... దీంతో అటు బెంగళూరు విమానాశ్రయం, ఇటు హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయం అధికారులను అప్రమత్తం చేశాయి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు. వెంటనే గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని అటు కర్ణాటక.... ఇటు తెలంగాణ పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించాయి ప్రభుత్వాలు..ఇంకేముంది అటు ఎయిర్ లైన్స్ అధికారుల నుండి మొదలుకొని వైద్యులు,పోలీసులు, ట్రాఫిక్ పోలీసులతో పాటు సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు. వీరికి జీఎంఆర్ రక్షా సిబ్బంది తోడయ్యారు.బెంగళూరు నుండి విమానంలో హైదరాబాద్ కు తీసుకొచ్చిన ఊపిరితిత్తులను నిమిషాల వ్యవధిలో ప్రత్యేక గ్రీన్ ఛానల్ ద్వారా సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు.వివరాల్లోకి వెళితే....హైదరాబాద్ సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగికి అత్యవసరంగా ఊపిరితిత్తుల సమస్య తలెత్తింది. అయితే బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోమాలో ఉన్న మరో పేషెంట్ ఊపిరితిత్తులను సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగికి అమర్చడానికి వైద్యుల బృందం సిద్ధమయ్యింది. ఈ మేరకు అత్యవసరంగా ఊపిరితిత్తులను హైదరాబాద్ కు తరలించాల్సి రావడంతో అటు కర్ణాటక.... ఇటు తెలంగాణ ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. దీంతో సోమవారం నాడు మధ్యాహ్నం ఒంటిగంటకు బెంగళూరు నుండి స్టార్ ఎయిర్ లైన్స్ విమానంలో ఊపిరితిత్తులతో హైదరాబాద్ కు బయలుదేరారు ప్రత్యేక వైద్యుల బృందం.మధ్యాహ్నం 2:05 గంటలకు విమానం శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ అవ్వగానే ఒకవైపు సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది.... మరోవైపు ఎయిర్ పోర్ట్ సీఐ కనకయ్య, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి ఊపిరితిత్తులను సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. శంషాబాద్ విమానాశ్రయం నుండి మొదలుకొని ఆరాంఘర్, పీవీఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ హైవే,మెహదీపట్నం మీదుగా సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రి వరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటుచేసిన పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు..... ఊపిరితిత్తుల తరలింపు సమయంలో ఎక్కడికి అక్కడ ట్రాఫిక్ ను నిలిపివేశారు. 20 నిమిషాల వ్యవధిలో శంషాబాద్ విమానాశ్రయం నుండి కిమ్స్ ఆస్పత్రికి చేరే విధంగా ఎక్కడికక్కడ ట్రాఫిక్ ను నిలిపివేశారు.





## సంగం గ్రామంలో ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం:జెండా ఆవిష్కరణ

- జిల్లా నాయకుడు మంద నరసింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమక్షంలో

**కార్యక్రమం విజయవంతం**




**వలిగొండ ఏప్రిల్6( నగర నిజం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగం గ్రామంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పార్టీ కార్యకర్తల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా మంద నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ, దేశ సేవే తమ ధర్మమని, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. దేశ ప్రధాని 24 గంటలు భారతదేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తూ పనిచేస్తున్నారని పేర్కొంటూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.




**ఈ నెల 18వ తేదీన జరిగే తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా మరియు కంపెనీ ప్రెసిడెంట్ గా నామినేషన్ దాఖలు వేస్తున్న కందుకూరు డివిజన్ పరిధిలోని మామిడిపల్లి ఎడిఇ జే.శంకర్**

**మహేశ్వరం ఏప్రిల్ 06, (నగరనిజం)**






# 1200 ఏళ్ల చరిత్రకు చెదలు.. కాలుష్య కాసారంగా శివయ్య కోనేరు!







- **కళావిహీనంగా మేడ్చల్ శ్రీ దాక్షాయణి రామలింగేశ్వర స్వామి ఆలయ పుష్కరిణి**
- **శ్రీరాముడు పూజించిన స్వయంభూ క్షేత్రంపై అధికారుల నిర్లక్ష్యం**
- **నాచు పట్టి, చెత్తాచెదారంతో అధ్వాన్న స్థితికి చేరిన ప్రాంగణం**
- **పట్టించుకోని జీహెచ్ఎంసీ, దేవాదాయ శాఖలు.. తక్షణమే పునరుద్ధరించాలని భక్తుల డిమాండ్**

**మేడ్చల్ (జిహెచ్ఎంసి సర్కిల్), ఏప్రిల్ 06 (నగరనిజం)** మేడ్చల్ పట్టణ పరిధిలో ఉన్న పురాతన శ్రీ దాక్షాయణి రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ముందుగా ఇక్కడి కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించడం, ఆ పవిత్ర జలాలను తలపై చల్లుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. కానీ, ఆ చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్న పవిత్ర కోనేరు నేడు కాలుష్యానికి నిలయంగా, పిచ్చిమొక్కలకు ఆవాసంగా మారింది. దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంతో పవిత్ర జలాలు కాస్తా మురుగునీటిని తలపిస్తుండటంతో భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### శ్రీరాముడు పూజించిన 1200 ఏళ్ల చారిత్రక క్షేత్రం

ఒక చిన్న కొండపై ఉన్న ఈ గుహాలయం వయస్సు సుమారు 1200 సంవత్సరాలు అని స్థల పురాణం చెబుతోంది. గర్భాలయం ఒక గుహలో ఉండగా, అందులో స్వామివారు స్వయంభూ లింగ రూపంలో దర్శనమిస్తారు. సాక్షాత్తూ ఆ శ్రీరామచంద్రుడే తన వనవాస సమయంలో ఈ ప్రాచీన స్వయంభూ లింగాన్ని పూజించాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. సుమారు 300 సంవత్సరాల క్రితం పునర్నిర్మితమైన ఈ పురాతన ఆలయానికి చేరుకోవడానికి సుమారు 50 మెట్లు ఎక్కాలి. ప్రధాన మండపంలో కొలువైన దక్షిణామూర్తి విగ్రహం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. దీనికి ఆనుకుని ఉన్న మరో కొండపై ప్రాచీనమైన రంగనాయక స్వామి వారి గుహాలయం కూడా ఉండటం ఈ క్షేత్ర విశిష్టత. ఇదొక పురాతన కట్టడం కావడం వల్ల, వర్షాల సమయంలో ఆలయంలోకి నీరు చేరి కొన్ని భాగాలు జలమయంగా మారుతుంటాయి. అందువల్ల భక్తులు ఈ ఆలయాన్ని వేసవిలో పగటిపూట సందర్శించడం ఉత్తమం అని స్థానికులు చెబుతారు.

### పవిత్ర పుష్కరిణికి పట్టిన దుస్థితి

ఇంతటి విశిష్టత ఉన్న ఈ ఆలయ కోనేరు ప్రస్తుత దుస్థితి చూస్తే ఎవరికైనా కలచివేయక మానదు. నిర్వహణ లోపం ఏ స్థాయిలో ఉందో ఇక్కడి పరిస్థితులు కళ్లకు కడుతున్నాయి.

### నాచుతో కప్పబడిన జలాలు

ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో కళకళలాడే ఈ కోనేరు, ఇప్పుడు పూర్తిగా పచ్చటి నాచు, గుర్రపుడెక్కతో కప్పబడిపోయింది. కనీసం చుక్క నీరు కూడా బయటకు కనిపించనంత దారుణంగా ఉపరితలం మారిపోయింది.

### కనుమరుగవుతున్న రాతి మెట్లు

కోనేరులోకి దిగేందుకు అత్యంత కళాత్మకంగా నిర్మించిన రాతి మెట్లు పిచ్చిమొక్కలు, కలుపు మొక్కలతో నిండిపోయాయి. పచ్చని పొదలు ఏపుగా పెరిగి దారిని మూసేస్తున్నాయి.

### చెత్త కుప్పలా ప్రాంగణం

పవిత్రంగా ఉంచాల్సిన మెట్లపై ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు పడి ఉండి అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇదొక పవిత్ర స్థలంలా కాకుండా, పాడుబడిన చెత్త కుప్పలా దర్శనమిస్తోంది.

### శిథిలావస్థలో గోడల

కోనేరు చుట్టూ ఉన్న ప్రహరీ గోడల వద్ద మట్టి, రాళ్లు కుప్పలుగా పడి ఉన్నాయి. చారిత్రక కట్టడం తన రూపురేఖలను కోల్పోతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

### అధికారుల నిర్లక్ష్యం వల్లేనా?

ప్రాచీన కట్టడాలను, దేవాలయాలను సంరక్షించుకోవాల్సిన దేవాదాయ శాఖ, అలాగే పారిశుధ్య నిర్వహణ చూడాల్సిన జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ కోనేరుకు ఈ దుస్థితి పట్టిందని స్థానికులు మండిపడుతున్నారు. నీరు కలుషితం అవ్వడం వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### తక్షణమే స్పందించాలి.. ఇవే భక్తుల డిమాండ్లు

వెంటనే కోనేటిలోని నాచు, వ్యర్థాలను తొలగించి, పూడికతీత పనులు చేపట్టి శుభ్రమైన నీటితో నింపాలి.
మెట్లపై ఉన్న పిచ్చిమొక్కలను తొలిగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుధ్య చర్యలు చేపట్టాలి. భవిష్యత్తులో ప్రజలు చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాలతో నిఘా ఉంచాలి.దేవాలయాలు, కోనేరులు మన ప్రాచీన సంస్కృతికి, వారసత్వానికి సజీవ సాక్ష్యాలు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజలపైనా ఉంది. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చారిత్రక శ్రీ దాక్షాయణి రామలింగేశ్వర స్వామి కోనేరుకు మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలని మేడ్చల్ వాసులు కోరుతున్నారు.

## రవీంద్రభారతిలో డబిల్‌పురం పరశురాంకు 'దళితరత్న' అవార్డు



**మేడ్చల్ ఏప్రిల్ 6 (నగర నిజం)**హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జరిగిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాల సందర్భంగా మేడ్చల్ జిల్లా కిష్టాపూర్ గ్రామానికి చెందిన డబిల్‌పురం పరశురాంకు ప్రతిష్టాత్మకమైన 'దళితరత్న' అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వం, జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

### 18 ఏళ్ల పోరాటానికి గుర్తింపు

గత 18 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ, ఎటువంటి రాజకీయ పార్టీకి అనుసంధానం కాకుండా సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న పరశురాంకు ఈ అవార్డు లభించింది.

### సేవల ప్రస్థానం

గ్రామ ఉపాధ్యక్షుడిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం, మేడ్చల్ మండల యువసేన అధ్యక్షుడిగా, మండల అధ్యక్షుడిగా కొనసాగి, ప్రస్తుతం జిల్లా యువసేన అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ఆయన చూపిన చొరవ విశేషంగా నిలిచింది.

### ప్రముఖుల సమక్షంలో అవార్డు

జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్ బాబు, ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్.వై. అశోక్, జాతీయ ఉపాధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ సమక్షంలో పరశురాం ఈ అవార్డును అందుకున్నారు.

### పరశురాం స్పందన

ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు రావడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింతగా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ద

## జీడిపల్లి గ్రామంలో భారీ వాహనాల బీభత్సం - గ్రామస్తుల ఆగ్రహం



డిఆర్ఎస్ కంపెనీ కంటైనర్ల రాకపోకలతో దుమ్ము, ప్రమాదాలు-తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని జీడిపల్లి గ్రామ జాతీయ రహదారి నుంచి గ్రామానికి వెళ్లే మార్గంలో భారీ వాహనాల రాకపోకల వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా డిఆర్ఎస్ కంపెనీకి సంబంధించిన వందల సంఖ్యలో కంటైనర్లు రోజూ గ్రామ దారిలోనే వెళుండటంతో దుమ్ము ధూళి ఎక్కువగా ఎగిసి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని వాపోయారు.ఉదయం, సాయంత్రం సమయాల్లో స్కూల్, కాలేజీ విద్యార్థులు, వృద్ధులు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు చెప్పారు. రోడ్డు వద్ద ప్రమాదకరమైన మలుపు ఉండటంతో ఇప్పటికే పలుమార్లు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు.గ్రామ దారిని వాడకుండా డిఆర్ఎస్ కంపెనీ యాజమాన్యం తమ గోడౌన్‌కు సర్వీస్ రోడ్ ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే హెచ్ఎండిఏ, గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి కంపెనీకి అనుమతులు ఉన్నాయా లేదా అన్న విషయంపై విచారణ జరిపి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.ఈ సమస్యను త్వరలోనే కలెక్టర్, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం వచ్చే వరకు పోరాటం చేస్తామని జీడిపల్లి వాసి తాళ్ల లాలేష్ గౌడ్ మనోహరాబాద్ మండల బీసీ సంఘం అధ్యక్షులు, ఎర్ర బిక్షపతి, పాండుగౌడ్, రాజు గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు తెలిపారు.

## బి.ఎన్.రెడ్డి నగర్‌లో గద్దె విజయనేత ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**బి.ఎన్.రెడ్డి నగర్, ఏప్రిల్ 6 (నగర నిజం) :** బి ఎన్ రెడ్డి డివిజన్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ ఆటో స్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్కాజిగిరి ఆడ హక్కు కమిటీ సభ్యురాలు, బి.ఎన్.రెడ్డి టిడిపి పోటీ చేసిన కార్పొరేటర్‌గా ఉన్న విజయ్ నేత గత రెండు దశాబ్దాలుగా సామాజిక కార్యక్రమాలు చేపడుతూ వస్తు న్నారు.కీర్తిశేషులు జీవి చలపతిరావు జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి వేడిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీరు, మజ్జిగ అందించే ఉద్దేశంతో ఈ ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ చలివేంద్రాన్ని జీవి శ్రీదేవి చేతుల మీదుగా మజ్జిగ పంపిణీతో ప్రారంభించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, అశోక్, వెంకట్, చల్ల రవి చౌదరి, కిషోర్, మనోజ్ చౌదరి, జైసింహ గౌడ్, నాగరాజు, బి.ఎన్.రెడ్డి ఆటో యూనియన్ నాయకుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు .స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, వేసవిలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.







Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE